బుధ వారం
15-11-2023
సంపుటి - 08,
సంచిక - 388
పేజీలు - 4
వెల రూ. 5/-
Telangana
Andhra Pradesh

CEO & Editor : G. PRUDHVIRAJ

RNI NO: TELTEL/2016/73311

www.samasamajam.in

# సమ సమాజం

SAMA SAMAJAM TELUGU DAILY

తెలుగు వార్త పత్రిక

❍ Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole


## మరోమారు తెలంగాణ ప్రచారానికి మోడీ

### మూడ్రోజుల పాటు ప్రచారం చేయనున్న ప్రధాని

**హైదరాబాద్,నవంబర్14(సమ సమాజం):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోమారు తెలంగాణ ఎన్నికల ప్రచారం కోసం రానున్నారు. మూడు రోజులు తెలంగాణలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనబోతున్నారు. ఈ నెల 24, 25, 27 తేదీల్లో రాష్ట్రంలో వేర్వేరు ప్రాంతాల్లో పర్యటిస్తారని భాజపా వర్గాలు తెలిపాయి. ఈనెల 24న నిర్మల్.. 25న ఉమ్మడి మెదక్ జిల్లాలో ఎన్నికల బహిరంగసభలలో ప్రధాని పాల్గొంటారని వివరించారు. చివరగా 27వ తేదీన కరీంనగర్ బహిరంగసభలో పాల్గొన్న అనంతరం హైదరాబాద్‌లో రోడ్‌షోతో మోదీ తన ఎన్నికల ప్రచారాన్ని ముగించనున్నారని



3వ పేజీలో...

## ప్రపంచ కప్‌లో నేడు తొలి సెమీస్

### నేడు న్యూజిలాండ్‌తో టీమిండియా పోరు

### మళ్లీ నెదర్లాండ్స్ తగలడంతో సర్వత్రా ఉత్కంఠ




**ముంబై, నవంబర్14 (సమ సమాజం):** ప్రపంచకప్‌లో సెమీస్ పోరుకు రంగం సిద్ధమైంది. బుధవారం తొలి సెమీస్‌లో న్యూజిలాండ్‌తో భారత్, గురువారం రెండో సెమీస్‌లో దక్షిణాఫ్రికాతో ఆస్ట్రేలియా తలపడ

3వ పేజీలో...

## కల్వకుంట్ల ట్రాన్స్‌ఫార్మర్లు పేలుతాయ్

### కాంగ్రెస్ రాగానే కెసిఆర్ కుటుంబం కరెంట్ కట్



- భూదోపిడీని అడ్డుకుని బోనులో నిలబెడతాం
- యువత ఉద్యమిస్తే..కల్వకుంట్ల కుటుంబాల్లో ఉద్యోగాలు
- వెయ్యెకరాల ఫామ్‌హౌజ్‌తో పేదలకు టోపీ
- కెటిఆర్‌కు వందెకరాల్లో జన్వాడ ఫామ్ హౌజ్
- చెప్పులు లేని వారంతా ఎమ్మెల్యేలు, మంత్రులు అయ్యారు
- ఎర్రబెల్లికి ఉన్న అర్హతల్లా కెసిఆర్‌తో చుట్టరికమే
- ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెల్వకుంటే ప్రజలుకు కష్టాలు తప్పవు
- ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రచారంలో నిప్పులు చెరిగిన రేవంత్ రెడ్డి

**వరంగల్, నవంబర్14 (సమ సమాజం):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కల్వకుంట్ల కుటుంబం ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోతాయని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు.లక్షలకోట్ల అవినీతిని కక్కిస్తామని, భూదోపిడీని బట్టబయలు చేస్తామని అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగిన ప్రచారంలో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సీఎం కేసీఆర్ ఫ్యామిలీ కేటీఆర్, హరీష్ రావు, కవిత, సంతోష్ ల కరెంట్ ఊడగొడుతం అన్నారు. మంగళవారం నాడు వర్ధన్నపేట విజయభేరి సభ నిర్వహించారు. ఈ సభలో రేవంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. ముందు చెప్పులు గతి లేని వ్యక్తులు ఎమ్మెల్యేలు, మంత్రులు అయ్యారు. ల్యాండ్ పూలింగ్‌తో పేదల భూములు లాక్కునే ప్రయత్నం చేశారు. అడ్డుకోబోతే పోలీస్ బూట్లతో తన్నించారు. ల్యాండ్ పూలింగ్ జీవో రద్దు చేయలేదు. ఎన్నికలు వస్తున్నాయని తాత్కాలికంగా పక్కన పెట్టారు. ల్యాండ్ పూలింగ్ జీవో రైతుల మెడ మీద కత్తిలా ఉంది. కాకతీయ యూనివర్సిటీ సాక్షిగా విద్యార్థులు త్యాగం చేస్తే ఇప్పుడు వాళ్లను అణచివేస్తున్నారు. కేసీఆర్ మూడోసారి అవకాశం ఇవ్వాలని అడుగుతున్నాడు. కేసీఆర్ మనవడికి కూడా పదవి కావాలని చూస్తున్నాడు. కాళేశ్వరం పేరుతో కేసీఆర్ లక్ష కోట్లు దిగమింగాడు. తెలంగాణ రైతులను, మీడియాను తీసుకొని కాళేశ్వరం వెళ్దాం. ఇసుక కదిలితే బ్యారేజ్ వంగుతదా... బుద్దున్నోడు ఇసుక మీద బ్యారేజ్ కడతాడా.. డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తానన్న సన్నాసి, ఎంత మందికి ఇచ్చావు. వెయ్యి ఎకరాల ఫార్మ్ హౌస్ కట్టుకున్నావని అంటూ విమర్శలు గుప్పించారు. హైదరాబాద్‌లో పది ఎకరాల గడీని కట్టుకున్నాడు. ఇంటికో ఉద్యోగం అని ప్రజలను మోసం చేసి తన ఇంట్లో ఉద్యోగాలు ఇచ్చుకున్నాడు. కాంగ్రెస్ హయాంలో ప్రభుత్వ ఉద్యోగులకు నెల ప్రారంభంలో జీతం ఇచ్చాము. 20వ తేదీ వచ్చినా జీతాలు ఇయ్యలేని దుస్థితికి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రానికి తెచ్చాడు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత, ఎర్రబెల్లి దయాకర్‌రావు కరెంట్ తీసేస్తా. బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే దొర దగ్గర బానిసలుగా పడిఉంటారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే మీకోసం ప్రశ్నిస్తారు. హామీ ఇచ్చి తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. 6 గ్యారెంటీలు ఇప్పుడు హామీ ఇస్తున్నాం, వచ్చే నెలలో అమలు చేసి తీరుతామని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ ఎన్నికలు ఆషామాషీ ఎన్నికలు కాదని, ఆత్మ బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ ఎవడిపాలైంది, ఇప్పుడు ఎవడేలుతున్నడు అని ప్రశ్నించారు. ల్యాండ్ పూలింగ్ పేరుతో భూములు

4వ పేజీలో...

## వందల మంది బలిదానాలు చేస్తే ఒక్క కుటుంబం మాత్రమే సుఖపడుతుంది పొంగులేటి



**ఖమ్మం, నవంబర్14 (సమ సమాజం):** తిరుమలాయపాలెంలో ఎన్నికల ప్రచారంలో పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ ప్రచారంలో భాగంగా పొంగులేటి మాట్లాడుతూ ఎంతో మంది కవులు, కళాకారులు, ఉద్యమకారులు, విద్యార్థులు బలిదానం ఫలితంగా వచ్చిన తెలంగాణ రాష్ట్రం కేవలం ఒకే ఒక్క కుటుంబం స్వార్థం కోసం వాడుకుంటోందని పేర్కొన్నారు. 2014కు

3వ పేజీలో...

## పుస్తక పఠనంతో విజ్ఞానంతో పాటుసృజనాత్మక శక్తి

### విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలి

### గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభోత్సవంలో కలెక్టర్ డిల్లీరావు



3వ పేజీలో...

## ఏది రాయో.. రత్నమో చర్చ పెట్టాలి

## రైతు స్థిరంగా ఉండాలి



- వ్యవసాయ స్థిరీకరణకై రైతుబంధు తెచ్చాం
- తెలంగాణ వచ్చిన్నాడు గందరగోళ పరిస్థితులు
- ఇయ్యాల బ్రహ్మాండమైన సదుపాయాలు
- రైతులు 10హెచ్‌పీ మోటర్ పెట్టుకుంటడా?
- ఈ మోటర్ ఎవరు కొనివ్వాలే..
- తెలంగాణలో 30లక్షల పంపుసెట్లు ఉన్నయ్
- 30లక్షల పంపుసెట్లు కొనాలంటే ఎంత డబ్బు కావాలి?
- ధరణి పుణ్యమాని ఎవరి భూమి వాళ్లకే ఉన్నది
- ఎవడూ ఎరాపేరి చేసే అవకాశం లేదు
- ఇబ్రహీపట్నం ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్
- మన గెలుపును ఎవడూ ఆపలేడు
- కాంగ్రెస్ ఉన్న నాడు ఎవరినీ చూడలేదు
- రూ.200 పెన్షన్ మొఖాన కొట్టింది
- మీ చావు మిమ్మల్ని చావమ్మనది
- ఇవాళ రూ.2వేల పెన్షన్ చేసింది ఎవరు?
- మళ్లీ రూ.5వేల పెన్షన్ పెంచుతామని ప్రకటించాం
- ఎవరు మంచి చేస్తరు.. ఎవరు చెడు చేస్తరు ఆలోచించాలి
- ఆలోచన చేయకుండా ఆగమాగం ఓట్లు వేయొద్దు
- కాంగ్రెస్ వస్తే కరెంటు పోవుడు ఖాయం
- బీఆర్ఎస్ గెలిస్తే రూ.16 వేల రైతుబంధు
- కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధు మాయం
- హాలియా ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్
- అభివృద్ధి ఎవరు చేశారో ప్రజలు గుర్తుంచుకోవాలి
- ప్రజలు గందరగోళానికి గురై ఓట్లు వేయొద్దు
- ఐదు సంవత్సరాలు ఇబ్బంది పడాల్సి వస్తుంది
- ఆగమైతే ఐదేళ్ల పాటు కష్టాలపాలవుతాం
- పాలకుర్తి ప్రజా ఆశిర్వాద సభలో కేసీఆర్
- దళిత బంధు మాదిరిగానే గిరిజన బంధు
- తప్పకుండా అమలు చేస్తాం
- పెద్ద పెద్ద మాటలు మాట్లాడితే సరిపోదు. కనీసం

4వ పేజీలో...

## బిఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ప్రకటనలు

### ఫిర్యాదులపై స్పందించిన ఎన్నికల సంఘం

### కాంగ్రెస్ పార్టీ ప్రకటనలపై ఇసి నిషేధం



**హైదరాబాద్,నవంబర్14(సమ సమాజం):** ఎన్నికల వేళ తెలంగాణ కాంగ్రెస్‌కు మరో షాక్ తగిలింది. మీడియాలో కాంగ్రెస్ ప్రచార ప్రకటనలపై ఎన్నికల సంఘం నిషేధం విధించింది. బిఆర్ఎస్ ఫిర్యాదుతో స్పందించిన ఇసి పలు ప్రకటనలను నిషేధించింది. ఇవన్నీ కూడా కెసిఆర్ వేషధారణతో సాగుతున్నవే కావడం గమనార్హం. అయితే ఎటువంటి ముందస్తు

3వ పేజీలో...

## కెసిఆర్ నిరంకుశ పాలనకు చెల్లుచీటి



### ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించడానికి సిద్ధం

### ఖమ్మం జిల్లా అభివృద్ధికి శాయశక్తుల కృషి

### మాజీమంత్రి, కాంగ్రెస్ నేత తుమ్మల నాగేశ్వర రావు

**ఖమ్మం, నవంబర్14 (సమ సమాజం):** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఇక కెసిఆర్ పాలనకు ప్రజలు చరమగీతం పాడబోతున్నారని కాంగ్రెస్ అభ్యర్థి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కుటుంబ పాలనతో పాటు, నిరంకుశ పాలనకు ప్రజలు బుద్ది చెప్ప బోతున్నారని అన్నారు. తాను గతంలో రైతులకు, వ్యాపారులుకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు వసతులు కల్పించానన్నారు. అరాచక శక్తులు లైసెన్స్‌ల కోసం లక్షల్లో దోచుకున్నారనీ తీవ్రస్థాయిలో

4వ పేజీలో...

## ఆ రెండు పార్టీలకు వారి కుటుంబాల మేలే ముఖ్యం

### ప్రజల కష్టాల పట్టవు : బీజేపీ ఎంపీ లక్ష్మణ్



**హైదరాబాద్,నవంబర్14(సమ సమాజం):** బీఆర్ఎస్ అంటే కేసీఆర్ ఫ్యామిలీ వికాస్ అని.. కాంగ్రెస్ అంటే గాంధీ ఫ్యామిలీ వికాస్ అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శలు గుప్పించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ కుటుంబ ప్రయోజనాల కోసం తప్పితే ఈ రెండు పార్టీలు ప్రజల మంచి కోరదన్నారు. కేసీఆర్‌కు సీఎంగా అవకాశం ఇస్తే అడుక్కునే పరిస్థితికి రాష్ట్రాన్ని తీసుకొచ్చారని మండిపడ్డారు. బై ఎలక్షన్ వస్తే కుర్చీ అక్కడే వేసుకున్న కేసీఆర్ ఆ తర్వాత ముఖం చాటేశారన్నారు. ఇప్పుడు హెలికాప్టర్ వేసుకుని

4వ పేజీలో...

## ప్రజాస్వామ్యంలో ఒకే ఒక్క ఆయుధం ఓటు..

### మంచి అభ్యర్థులకు ఓటు వేయకపోతే వచ్చే ఐదేండ్లు శిక్ష అనుభవించాల్సి వస్తది

### ఎలక్షన్లు అనగానే సీటీలు, డప్పులు, అబద్దాలు, అభాండాలు, ఆరోపణలు, గోల్‌మాల్

### 50 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ ఏం చేసిందనేది విచారించాలి : ముఖ్యమంత్రి కేసీఆర్

**పాలకుర్తి, నవంబర్14 (సమ సమాజం):** ప్రజాస్వామ్యంలో ఒకే ఒక్క ఆయుధం ఓటు.. అది మీ తలరాతను మారుస్తది అని ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారు. మంచి అభ్యర్థులకు ఓటు వేయకపోతే వచ్చే ఐదేండ్లు శిక్ష అనుభవించాల్సి వస్తది. మనం వేసే ఓటు మన రాష్ట్రం, నియోజకవర్గం, కుటుంబం యొక్క భవిష్యత్‌ను నిర్ణయిస్తుంది. ఆలవోకగా, నాలుగు డబ్బులు, రెండు సీసాలు ఇచ్చిండని ప్రలోభాలకు గురై ఓటు వేయొద్దు. గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజలు కూర్చుని



3వ పేజీలో...

# జనగామలో కాంగ్రెస్ గెలుపు ఖాయం

**దోపిడీ బిఆర్ఎస్‌కు పాతర తప్పదు**

**కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాపరెడ్డి**



జనగామ,నవంబర్14(ఆర్ఎన్ఎ): జనగామ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు ఖాయమైపోయిందని కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. ప్రజల్లో మార్పు స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. ముత్తిరెడ్డి దోపిడీని గుర్తించి ఓడించాలనుకున్న తరుణంలో పల్లాను పార్టీ రంగంలోకి దింపిందని అన్నారు. ఇదికూడా ప్రజలు గమనించారని అన్నారు. తాను ఎక్కడికి వెళ్లినా ప్రజల్లో అనూహ్యస్పందన వస్తోందని, ఈసారి కాంగ్రెస్‌ను గెలపించి బిఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలని ప్రజలు నిర్ణయించుకున్నారని అన్నారు. కాంగ్రెస్ సభలకు వేలాదిగా తరలివచ్చి ఆశీర్వదించడమే నిదర్శమని అన్నారు. మరొక్కసారి దొరల గడీలను బద్దలు కొట్టడానికి వచ్చినట్లుగా అనిపిస్తోందన్నారు. బిఆర్ఎస్ గెలిస్తే దొరల తెలంగా ణ బలపడుతుందని ప్రజలు ఏది కావాలో తేల్చుకోవాలని సూచించారు. జనగామ భవిష్యత్తు, అభివృద్ధి ఇక్కడి ప్రజల చేతుల్లోనే ఉందన్నారు. ముత్తిరెడ్డి తొమ్మిదేళ్లు నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. తొమ్మిదేళ్లుగా పూర్తిగా దోపిడీకి గురిచేశారన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఎన్ని అవాంతరాలు వచ్చినా సరే ప్రజల మధ్యలో ఉంటూ అభివృద్ధికి పాటుపడుతానన్నారు. టీపీసీసీ చీఫ్ వంత్ రెడ్డి నాయకత్వంలో జనగామను మరింత అభివృద్ధి చేసుకునేందుకు తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# టిటిడి ఉద్యోగులకు శుభవార్త

## అర్హత ఉన్న ఉద్యోగులను టీటీడీలో రెగ్యులరైజ్

తిరుమల,నవంబర్14 (ఆర్ఎన్ఎ): టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అధ్యక్షతన తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి మంగళవారం సమావేశం అయ్యింది. ఈ సందర్భంగా పాలకమండలిలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యూలరైజ్ చేసేందుకు పాలకమండలి అంగీకారం తెలిపింది. కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలన్న ప్రభుత్వ జీవో నెంబర్ 114 మేరకు అర్హత ఉన్న ఉద్యోగులను టీటీడీలో రెగ్యులరైజ్ చేస్తామని పాలకమండలి ప్రకటించింది. ఈ నెల 23వ తేదీ నుంచి అలిపిరి వద్ద శ్రీనివాస దివ్యానుగ్రహ హోమాన్ని నిర్వహించనున్నట్లు టీటీడీ చైర్మన్ కరుణాకర్‌రెడ్డి వెల్లడించారు. హోమాన్ని నిరంతరాయంగా నిర్వహిస్తామని.. హోమంలో పాల్గొనే భక్తులు వెయ్యి రుపాయాలు చెల్లించి టిక్కెట్టు పొందవలసి ఉంటుందని తెలిపారు. టీటీడీ ఉద్యోగులకు ఇంటి స్థలాలు కేటాయించిన వడమాల పేట వద్ద గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి రూ.25.67 కోట్లు కేటాయిస్తున్నామని.. ఈ సొమ్మును తిరిగి ఉద్యోగులు నుంచి రీఎంబర్స్ చేసుకుంటామని చెప్పారు. టీటీడీలో పని చేసే ప్రతి ఒక్క ఉద్యోగికి ఇంటి స్థలం కేటాయిస్తామని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ప్రకటించారు.

# కరీంనగర్‌లో వెలమ సామాజిక వర్గానిదే ఆధిపత్యం

## గంగుల గెలుపుతో మారిన సమీకరణాలు

**అత్యధికంగా మున్నూరు కాపు ఓట్లు**



కరీంనగర్,నవంబర్14(ఆర్ఎన్ఎ): కరీంనగర్ నియోజకవర్గ రాజకీయ చరిత్రలో ఎక్కువసార్లు గెలిచింది వెలమ సామాజిక వర్గం నేతలే కావడం గమనార్హం. 1957, 1967, 1972 సాధారణ ఎన్నికల్లో జువ్వాడి చొక్కారావు ఎమ్మెల్యేగా గెలవగా, 1962లో అలిగిరెడ్డి కిషన్ రెడ్డి గెలిచారు. 1983లో బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన కటకం మృత్యుంజయం, ఆ తర్వాత 1985లో వెలమ సామాజిక వర్గానికి చెందిన చల్మెడ ఆనందరావు, 1989లో వెలిచాల జగపతిరావు, 1994లో జువ్వాడి చంద్రశేఖర్ రావు, 1999లో కటారి దేవేందర్ రావు, 2004లో ఎం.సత్యనారాయణరావు(ఎమ్మెస్సార్) విజయం సాధించారు. 2009లో గంగుల కమలాకర్ గెలిచేంత వరకు ఇక్కడ నుంచి 1978లో ఒక్కసారి మాత్రమే నలమాచు కొండయ్య అనే బీసీ అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలిచారు. 2009 నుంచి వరుసగా గంగుల కమలాకర్ మూడుసార్లు గెలిచి హ్యాట్రిక్ సాధించారు. దీంతో ఇప్పుడు ఆ కులం ఓట్లు ఎవరిని ముంచుతాయి.. ఎవరిని తేలుస్తాయన్నది ఆసక్తికరంగా మారింది. కరీంనగర్ నియోజకవర్గంలో 3.40 లక్షలకు పైగా ఓటర్లు ఉండగా, ఇందులో అభ్యర్థి గెలుపోట ములను నిర్ణయించే స్థాయిలో మున్నూరు కాపు, ముస్లిం ఓటర్లు ఉన్నారు. కరీంనగర్‌లో కాపువాడ పేరుతో ఓ పెద్ద కాలనీనే ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో మున్నూరు కాపుల ప్రాబల్యం చాలా ఎక్కువ. కరీంనగర్ సిటీలోని కార్ఖానాగడ్డ, ఫతేపుర, ముక్రంపుర, కశ్మీర్ గడ్డ, గోదాం గడ్డ, రోజ్ టాకీస్ ఏరియా, రేకుర్తి, కొత్తపల్లి మున్సిపాలిటీలో ముస్లిం పాపులేషన్ ఎక్కువగానే ఉంటుంది. ఈ రెండు సామాజిక వర్గాల ఓట్లే సుమారు లక్షకుపైగా ఉంటాయని అంచనా. 2014 తర్వాత కరీంనగర్‌లో కొత్తగా వేసిన రోడ్లు, డ్రైనేజీలు, ఫుట్ పాత్‌లు, పార్కులు, కేబుల్ బ్రిడ్జి, మానేరు రివర్ ఫ్రంట్, ఐటీ టవర్, ప్రభుత్వ మెడికల్ కాలేజీ, ఈద్గాకు 8 ఎకరాల స్థలం మంజూరు, త్వరలో నిర్మాణం చేపట్టనున్న టీటీడీ టెంపుల్, ఇస్కాన్ టెంపుల్‌ను ప్రచార అస్త్రాలుగా మంత్రి గంగుల కమలాకర్ వాడుతున్నారు. అలాగే, బీఆర్ఎస్ మేనిఫెస్టోలో పేర్కొన్న స్కీమ్‌లతో ప్రజల్లోకి వెళ్తున్నారు. బండి సంజయ్ ఎంపీ అయ్యాక కరీంనగర్ ప్రజలకు కనిపించకుండా పోయారని, ఎంపీ అయ్యాక కరీంనగర్‌కు చేసింది ఏం లేదని విమర్శిస్తున్నారు. అలాగే కాంగ్రెస్ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్‌పై ఉన్న భూకబ్జా కేసులు, రౌడీ షీట్‌ను ప్రచారానికి పెడుతున్నారు. బీజేపీ అభ్యర్థి, ఎంపీ బండి సంజయ్ మాత్రం సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను చర్చకు పెడుతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ లోపాలు, గ్రూప్ 1 పేపర్ లీకేజీ, ఉద్యోగాల భర్తీలో వైఫల్యం, సివిల్ సప్లై శాఖ మంత్రిగా గంగుల కమలాకర్ కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని ఆరోపణలు చేస్తున్నారు. అలాగే, కేంద్రం ఇచ్చిన స్మార్ట్ సిటీ ఫండ్స్‌తోనే కరీంనగర్ డెవలప్ అయిందని, కరీంనగర్ – వరంగల్ ఫోర్ లేన్ హైవేను ప్రచారం చేసుకుంటున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్ బీఆర్ఎస్ వ్యతిరేక ఓటు బ్యాంకుపైనే ఆశలు పెట్టుకున్నారు. అలాగే, కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ప్రచారం చేస్తూ ప్రజల్లోకి వెళ్తున్నారు. తనపై ఉన్న క్రిమినల్ కేసులే ఆయనకు మైనస్‌గా మారాయి.

# దేశంలో కార్తీక సందడి మొదలు

## ఆలయాల్లో ప్రత్యేక పూజలు



విజయవాడ,నవంబర్14(ఆర్ఎన్ఎ): దేశంలో కార్తీక సందడి మొదలయ్యింది. ఆలయాల్లో ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు చేశారు. కార్తీక మాసం తొలి రోజు కావడంతో విజయవాడ కృష్ణ ఘాట్ వద్ద భక్తులు పోటెత్తారు. కార్తీక మాసం తొలి రోజు కావడంతో నదీ స్నానాన్ని భక్తులు తరలివచ్చారు. ఓం నమశ్శివాయ అనే పంచాక్షరి మంత్రంతో కృష్ణా ఘాట్ మారుమోగుతోంది. కృష్ణానదిలో కార్తీకదీపాలను మహిళలు వదిలారు. కార్తీక మాసం సందర్భంగా భక్తుల రద్దీతో శైవక్షేత్రాలు నిండిపోయాయి. తమ సౌభాగ్యం కోసం, వారి భర్తల యోగక్షేమాల కోసం, మోక్షం పొందేందుకు కార్తీక మాసం నెల రోజుల పాటు విశేషమైన పూజలు చేస్తున్నారు. అందుకే కార్తీక మాసానికి సమానమైన మాసము లేదంటారు. శ్రీ మహావిష్ణువుకు సమానమైన దేవుడు లేడు. వేదముతో సమానమైన శాస్త్రము లేదు గంగతో సమానమైన తీర్థము లేదని అర్థం. కార్తీక మాసం శివుడికి, మహా విష్ణువుకు అత్యంత ప్రీతికరమైనది. కార్తీక పురాణంలో కార్తీక సోమవారం, జ్వాలా తోరణం మహాశివుడి ప్రాముఖ్యతను తెలియజేస్తే బలి పాడ్యమి, ఏకాదశి, క్షీరాబ్ది ద్వాదశి శ్రీ మహావిష్ణువు ప్రాముఖ్యతను స్పష్టంగా తెలియజేస్తాయి. కార్తీక పురాణం లో కూడా మొదటి 15 అధ్యాయాలు ఈశ్వరుడి ప్రాముఖ్యతను, ఆఖరి 15 అధ్యాయాలు శ్రీహరి ప్రాధాన్యతను తెలియజేస్తాయి. ఈ ఏడాది నవంబరు 14మంగళవారం నుంచి కార్తీకమాసం ప్రారంభమవుతుంది డిసెంబరు 13 బుధవారం పోలిస్వర్గంతో కార్తీకమాసం పూర్తవుతుంది. ఏటా దీపావళి మర్నాడే కార్తీకమాసం ప్రారంభమవుతుంది. కానీ ఈ ఏడాది దీపావళి మర్నాడు కాకుండా రెండో రోజు నుంచి కార్తీకమాసం మొదలవుతోంది. సూర్యోదయానికి పాడ్యమి ఉన్న తిథే నెల ప్రారంభానికి సూచన. ఎందుకంటే కార్తీక స్నానాలు చేసేది బ్రహ్మమూహూర్తం లోనే కదా..అందుకే నవంబరు 12 దీపావళి మర్నాడు నవంబరు 13 సోమవారం సూర్యోదయానికి అమావాస్య ఉంది. అందుకే నవంబరు 14 మంగళవారం సూర్యోదయం సమయానికి పాడ్యమి ఉండడంతో ఆ రోజు నుంచి ఆకాశదీపం ప్రారంభమవుతోంది. అంటే నవంబరు 14 మంగళవారం నుంచి కార్తీక మాసం మొదలవుతోంది. 15 బుధవారం యమవిదియ – భగినీహస్త భోజనం, 17 శుక్రవారం నాగుల చవితి, 20 కార్తీకమాసం మొదటి సోమవారం, కార్తావీర్యజయంతి, 22 యాజ్ఞవల్క జయంతి,23 మతత్రయ ఏకాదశి, 24 శుక్రవారం క్షీరాబ్ది ద్వాదశి, నవంబరు 26 ఆదివారం జ్వాలా తోరణం,27 సోమవారం – కార్తీకమాసం రెండో సోమవారం, కార్తీకపూర్ణిమ, డిసెంబరు 4 కార్తీకమాసం మూడో సోమవారం, డిసెంబరు 11 కార్తీకమాసం నాలుగో సోమవారం, డిసెంబరు 13 బుధవారం పోలి స్వర్గంతో ముగుస్తుంది. కార్తీకమాసం నెలరోజులూ అత్యంత నియమనిష్టలతో ఉంటారు. కార్తీమాసం నియమాలు పాటించేవారు కేవలం శాఖాహారం మాత్రమే తీసుకోవాలి. చలిగాలులు పెరిగే సమయం కాబట్టి ఈ నెలలో పేదలకు, అనాధలకు స్వెట్టర్లు, దుప్పట్లు, కంబళ్ళు దానం చేస్తే శివ కేశవుల అనుగ్రహం లభిస్తుంది. దానధర్మాలు గోప్యంగా చేసినవాటికి ఎక్కువ ఫలితాలు ఉంటాయన్నది గుర్తుంచుకోవాలంటారు పండితులు. కార్తీకంలో లైంగిక వాంఛలు పెంచే ఉల్లి, వెల్లుల్లి, మద్యం, మాంసానికి దూరంగా ఉండాలి. కనీసం ఈ నెల రోజులు ఓ నియమంలా పాటిస్తూ పాపపు ఆలోచనలు, ఒకరికి ద్రోహం చేయాలనే ఆలోచనలు మానేయాలి. విశ్వాసం ఉంటే దేవుడిని పూజించండి లేదంటే మానేయండి... దైవదూషణ మాత్రం చేయవద్దు. దీపారాధనలకు తప్ప నువ్వుల నూనె ఇతరత్రా అవసరాలకు ఉపయోగించరాదు. మినుములు తినకూడదు, నలుగుపెట్టుకుని స్నానం చేయకూడదు. కార్తీక వ్రతం పాటించేవారు ఆ వ్రతం చేయని వారి చేతి వంట తినకూడదని పురాణాలు

# కాంగ్రెస్ గెలుపు కోసం ప్రజల ఎదురుచూపు

**నిరంకుశ ప్రభుత్వానికి పాతరేసేందుకు ప్రజలు సిద్ధం**

**హుస్నాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్**



సిద్దిపేట,నవంబర్14(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో వచ్చేది ఇందిరమ్మ రాజ్యమని, గడీల రాజ్యానికి ప్రజలు చరమగీతం పాడబోతున్నారని మాజీ ఎంపి, హుస్నాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ అన్నారు. మహిళలు తలచుకుంటే చేయనిదేమీ లేదని, ఈ ఎన్నికల్లో వారే కీలకంగా మారుతున్నారని అన్నారు. తాను ఇక్కడ పోటీ చేస్తుండడంతో గల్లీగల్లీలో ఆడబిడ్డలు కాంగ్రెస్ జెండాలు పట్టుకుని మద్దతు పలకడం చూశానన్నారు. ఇక్కడి సమస్యలు తీరాలంటే అధికారంలోకి కాంగ్రెస్ రావాలన్నారు. కాంగ్రెస్ వస్తే రైతుబంధు ఇవ్వరట అని చెబుతున్న కేసీఆర్ మతి ఉండి చెబుతున్నాడో, మందు వేసి చెబుతున్నాడో అర్థం కావడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాల్లో రైతులకు, కౌలు రైతులకు ఏడాదికి రూ.15వేలు, రైతు కూలీలకు రూ.10వేలు ఇస్తామని చెప్పామని తెలిపారు. తమ హయాంలో రేషన్ షాపుల ద్వారా 9 రకాల వస్తువులను 156 రూపాయలకే ఇచ్చామని, ఇప్పుడు ఇస్తున్న దొడ్డు బియ్యం దళారుల పాలవుతున్నాయని, సన్న బియ్యం కావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలన్నారు. మహాలక్ష్మి ద్వారా మహిళలకు రూ.2500, రూ.500కే వంట గ్యాస్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ రావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. ఒక్కనెల ఆగితే చేయూత కింద నెలకు రూ.4వేల పింఛన్ ఇస్తామని, వచ్చేది ఇందిరమ్మ రాజ్యమని, డిసెంబర్ 9న సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే సమక్షంలో తమ ప్రభుత్వం తొలి సంతకం చేయూత పథకం పైలుపైనేనని అన్నారు. మార్పు రావాలి.. కాంగ్రెస్ గెలవాలి.. అని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని పొన్నం అన్నారు.

# 6 నెలలకో సీఎం మారడం పక్కా



**కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అభివృద్ధి మాట దేవుడెరుగు!**

**కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పదవుల పంచాయతీయే**

**తెలంగాణ ఫెడరేషన్ సమావేశంలో మంత్రి కేటీఆర్**

హైదరాబాద్,నవంబర్14(ఆర్ఎన్ఎ): తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పదవుల పంచాయతీలు అవుతాయని.. అభివృద్ధి జరగాల్సిన రాష్ట్రంలో గొడవలు కాదు ఏబుల్ లీడర్‌షిప్ అవసరమని మంత్రి కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌లోని తాజ్ డెక్కన్‌లో తెలంగాణ ఫెడరేషన్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు వస్తున్నాయన్నారు. పెట్టుబడులు వస్తేనే నగరంలో సంపద పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ పదేళ్లలో తెలంగాణ ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయని తెలిపారు. 'ప్రాధాన్యతా క్రమంలో సమస్యలన్నీ పరిష్కరిస్తున్నాం. కొత్త రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాం. తాగు, సాగునీరు, విద్యుత్ సమస్యలు పరిష్కరించుకున్నాం. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య సరికొత్త హైదరాబాద్ తయారవుతుంది. హైదరాబాద్‌కు రాకపోకలు చాలా సులువుగా జరగాలి' అని కేటీఆర్ అన్నారు. "ఆరేళ్లు మేము నికరంగా పని చేస్తే మాకన్నా ముందు 65 ఏళ్లు కాంగ్రెస్ వాళ్లు పాలించారు. మేము పని చేసినట్టు వాళ్లు పని చేసి ఉంటే ఈరోజు రాష్ట్రంలో ఇన్ని సమస్యలు ఉండేవా..? కాంగ్రెస్ పార్టీ వాళ్లు మూసీని సుందరీకరిస్తామని చెప్తున్నారు. మూసీని నాశనం చేసింది ఎవరు 65 ఏళ్లలో 55 ఏళ్లు పాలించింది వారే కదా. 55 ఏళ్లు నాశనం చేసిన వారు వచ్చి.. ఇప్పుడు ఆరున్నర ఏళ్లు పాలించిన వాడిని పట్టుకుని నేను నీకు చందమామను అప్పజెప్పిపోయాను.. నువ్వు దాన్ని మొత్తం నాశనం చేశావు, మసిపూశావు అంటే ఎలా న్యాయం అవుతుందని అన్నారు. త్వరలో ప్రతి ఇంటికీ ప్రతిరోజు తాగునీరు ఇచ్చేలా ప్రయత్నం చేస్తామని తెలిపారు. భవిష్యత్తులో 24 గంటలు తాగునీరు ప్రతి ఇంటికి వచ్చేలా చేస్తామన్నారు. రెండు సంవత్సరాలు కరోనా ఉన్నా.. తెలంగాణలో మాత్రం ఐటీ రంగంలో విశేష వృద్ధి సాధించామని పేర్కొన్నారు. ఐటీ ఉద్యోగాల కల్పనలో రెండేళ్లుగా బెంగళూరును అధిగమించామని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి.. ప్రగతి ఇలానే కొనసాగాలని మంత్రి కేటీఆర్ కోరారు. తెలంగాణలో కాంగ్రెస్ (Congress) అధికారంలోకి వస్తే ప్రతి 6 నెలలకు ఒక సీఎం మారడం పక్కా అని మంత్రి కేటీఆర్ ఎద్దేవా చేశారు. వారు అధికారంలోకి వస్తే కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారంటీలు అమలవుతాయో లేదో కానీ.. సీఎంలు పక్కా అని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధికి స్టేబుల్ గవర్నమెంట్.. ఏబుల్ లీడర్‌షిప్ అవసరమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే నిత్యం పదవుల కోసం కొట్లాటలు జరుగుతాయని విమర్శించారు. రాష్ట్రంలో సంపద సృష్టిస్తేనే పేద ప్రజలకు సహాయం చేయగలమని అన్నారు. అది చేయాలంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగుండాలని తెలిపారు.

# తెలంగాణ బరిలో 2898 మంది అభ్యర్థులు

## నేడు ఉపసంహరణకు ఆఖరు రోజు❑రాష్ట్రవ్యాప్తంగా 606 నామినేషన్ల తిరస్కరణ




హైదరాబాద్,నవంబర్14(ఆర్ఎన్ఎ): నామినేషన్ల పరిశీలన తర్వాత అసెంబ్లీ ఎన్నికల పోరులో 2898 మంది అభ్యర్థులు మిగిలారు. సోమవారం జరిగిన వెరిఫికేషన్?లో రాష్ట్రవ్యాప్తంగా 606 నామినేషన్లను తిరస్కరించారు. ఇదిలా ఉండగా.. అత్యధికంగా గజ్వేల్?లో 114 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. రేపు నామినేషన్ల ఉపసంహరణ గడువు పూర్తైన తరువాత చివరగా బరిలో ఉన్న అభ్యర్థుల సంఖ్యపై స్పష్టత రానుంది. గులాబీ బాస్ కేసీఆర్ పోటీచేస్తున్న గజ్వేల్?లో అత్యధికంగా 114 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. మేడ్చల్?లో 67, కామారెడ్డిలో 58 మంది, ఎల్బీ నగర్?లో 50 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. రేవంత్ రెడ్డి పోటీచేస్తున్న కొడంగల్?లో 15 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా.. నారాయణపేటలో అత్యల్పంగా కేవలం 7 మందే బరిలో ఉన్నారు. బాల్కొండ నుంచి తొమ్మిది మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. కాగా.. నామినేషన్ల ఉపసంహరణకు బుధవారం (రేపు) మధ్యాహ్నం వరకు గడువు ఉంది. రేపు కొందరు ఇండిపెండెంట్ అభ్యర్థులు, రెబల్స్ కూడా నామినేషన్లు ఉపసంహరించుకుంటే.. పోటీలో ఉన్న వారి సంఖ్య ఇంకా తగ్గుతుంది. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు 4,798 మంది నామినేషన్లు వేయగా.. తాజాగా వాటిలో 606 మంది అభ్యర్థుల నామినేషన్లను అధికారులు తిరస్కరించారు. హుజూరాబాద్?లో ఈటల రాజేందర్? భార్య జమున, కోరుట్లలో ఎమ్మెల్యే విద్యాసాగర్?రావు, నాగార్జునసాగర్?లో మాజీ మంత్రి జానారెడ్డి, మిర్యాలగూడలో మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్? వేసిన నామినేషన్లను ఎన్నికల సంఘం తిరస్కరించింది. ఆ వివరాలను ఇంకా అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. శాసనసభ ఎన్నికల్లో నిబంధనల ప్రకారం.. ఒక్కో అభ్యర్థి రెండు అసెంబ్లీ నియోజకవర్గాలకు మించి పోటీ చేయకూడదు. అలాగే నాలుగు సెట్లకు మించి నామినేషన్లు దాఖలు చేయరాదు. కానీ ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు మాత్రం రెండు కన్నా ఎక్కువ స్థానాల్లో నామినేషన్లు దాఖలు చేశారు. ఖమ్మం బీఆర్?ఎస్? అభ్యర్థి, మంత్రి పువ్వాడ అజయ్?కుమార్? సమర్పించిన అఫిడవిట్? నిబంధనల మేరకు లేవంటూ.. వారం రోజుల క్రితం కాంగ్రెస్? లేవనెత్తిన అభ్యంతరాలను ఈసీ అధికారులు తిరస్కరించారు. దేవరకద్రలో కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన మధుసూదన్‌రెడ్డికి రెండు నియోజకవర్గాల్లో ఓటు హక్కు ఉందంటూ బీఆర్?ఎస్?(%దీ=ూ ్ర్ఖుతీఎ%) అభ్యంతరం తెలిపింది. అయితే రెండో ఓటు రద్దు చేయాలంటూ ఆయన ఈసీకి దరఖాస్తు చేయడంతో.. నామినేషన్?ను అధికారులు ఆమోద ముద్ర వేశారు. పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి యశస్వినికి మూడు వేర్వేరు చిరునామాలు ఉన్నాయంటూ బీఆర్?ఎస్? ప్రతినిధులు అభ్యంతరం తెలిపగా.. ఎన్నికల నిబంధనల మేరకు అలా చిరునామాలు ఉండవచ్చని ఈసీ వచ్చిన అభ్యంతరాలను రిజెక్టు చేసింది. అలాగే అలంపూర్ బీఆర్?ఎస్? అభ్యర్థి విజయుడు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగానికి రాజీనామా చేయకుండానే నామినేషన్ వేశారన్న అభ్యంతరాలనూ అధికారులు పరిగణనలోకి తీసుకోలేదు. రాష్ట్రవ్యాప్తంగా బీఎస్పీకి చెందిన 8 మంది అభ్యర్థుల నామినేషన్లను కొన్ని కారణాలతో ఈసీ తిరస్కరించింది.

# మరోమారు తెలంగాణ ప్రచారానికి మోడీ



(మొదటి పేజి తరువాయి) భాజపా నేతలు తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మూడు రోజులు, భాజపా జాతీయాధ్యక్షుడు జె.పి.నడ్డా 5 రోజులు, కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ మూడు రోజులు రాష్ట్రంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. ఈనెల 17వ తేదీన భాజపా అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా హైదరాబాద్‌లో భాజపా మ్యానిఫెస్టోను విడుదల చేయనున్నారని తెలిసింది. దీన్ని పార్టీ అధ్యక్షుడు లేదా కేంద్రంలోని కీలక మంత్రి విడుదల చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలోనే అమిత్‌షా మ్యానిఫెస్టోను విడుదల చేస్తారని పార్టీ నేతలు పేర్కొన్నారు. మరోవైపు భాజపా రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్, జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, ఎన్నికల నిర్వహణ కమిటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్‌లు రోజుకు రెండు అసెంబ్లీ నియోజకవర్గాల చొప్పున ఈనెల 19 వరకు ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు.

# వందల మంది బలిదానాలు చేస్తే ఒక్క కుటుంబం మాత్రమే సుఖపడుతుంది పొంగులేటి



ముందు కేసీఆర్ ఆర్థిక పరిస్థితి ఏంటి?.. గడిచిన తొమ్మిదిన్నర సంవత్సరాల్లో ఆర్థిక పరిస్థితి ఏంటనేది ప్రజలు ఆలోచించాలని పొంగులేటి పేర్కొన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఇంద్రలోకాన్ని చూపిస్తూ తెలంగాణ యాసలో ప్రజలను మభ్య పెడుతుంటాడన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను కాదని రెండు సార్లు కేసీఆర్‌కు అధికారం అప్పగిస్తే ధనిక రాష్ట్రంగా ఉన్న రాష్ట్రాన్ని ఐదున్నర లక్షల కోట్ల అప్పుల పాలు చేశాడన్నారు. కాళేశ్వరం పేరుతో ఐదున్నర లక్షల కోట్లలో ప్రజల సొమ్ము కేసీఆర్ దొంగిలించాడని పొంగులేటి తెలిపారు. అలాంటి కేసీఆర్ ను మరోసారి ముఖ్యమంత్రిని చేద్దామా? అని ప్రశ్నించారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. ఇందిరమ్మ రాజ్యం వస్తేనే మన కష్టాలు తీరుతాయని పొంగులేటి తెలిపారు.

# పుస్తక పఠనంతో విజ్ఞానంతో పాటుసృజనాత్మక శక్తి



విజయవాడ,నవంబర్14 (సమ సమాజం): పుస్తక పఠనంతో విజ్ఞానంతో పాటు ఊహాత్మక, సృజనాత్మక శక్తి సొంత మవుతుందని.. అందువల్ల విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవాటుగా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీ రావు అన్నారు. మంగళవారం కొత్తపేట కాకరపర్తి భావనారాయణ (కేబీఎన్) కళాశాలలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల (నవంబర్ 14-20)ను కలెక్టర్ డిల్లీరావు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. విద్యార్థులకు జాతీయ గ్రంథాలయ వారోత్సవ, బాలల దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ సమాజంలో గ్రంథాలయాలు, గ్రంథపాలకుల ఔన్నత్యాన్ని చాటిచెప్పేందుకు పుస్తక పఠనం అలవాటుతో పొందే ప్రయోజనాలపై అవగాహన పెంపొందించేందుకు 1968 నుంచి ఏటా నవంబర్ 14-20వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను జరుపుకుంటున్నామని వివరించారు. అదే విధంగా భారతదేశ గ్రంథాలయ సైన్స్ పితామహుడు డా. ఎస్.ఆర్.రంగనాథన్ గుర్తుగా ఆయన పుట్టినరోజు ఆగస్టు 12న జాతీయ లైబ్రేరియన్స్ డేగా జరుపుకుంటు న్నామన్నారు. పుస్తక పఠనంతో ఇన్ఫర్మేషన్‌తో పాటు ఇమాజినేషన్ నైపుణ్యాలు అలవడతాయని.. తద్వారా మేధో వికాసం జరుగుతుందన్నారు. అకడమిక్ పుస్తకాలతో పాటు గ్రంథాలయాలను సందర్శించి సునిశిత పరిశీలన ద్వారా చిన్న పుస్తకాలు చదివి, సారాంశాన్ని ఆకళింపు చేసుకోవడం ద్వారా సర్వతోముఖాభివృద్ధి దిశగా అడుగులేయాలని సూచించారు. ప్రస్తుత ఆధునిక సాంకేతిక ప్రపంచంలో ఈ-బుక్స్, ఆడియో బుక్స్ వంటివి అందుబాటులో ఉన్నాయని.. ఇలాంటివి ఎన్నిఉన్నా పుస్తకం విలువ ఎప్పుడూ ఉన్నతమేనని పేర్కొన్నారు. అందువల్ల మంచి పుస్తకాలను చదువుతూ ఉన్నత భవిష్యత్తును సొంతం చేసుకోవాలని సూచించారు. కేబీఎన్ కళాశాలకు ఎప్పుడొచ్చినా తాను చదువుకున్న కళాశాలకు వచ్చిన భావన కలుగుతుందని.. ఆరువేలమందికి పైగా విద్యార్థులు ఉన్నా ఉత్తమ ప్రమాణాలతో ఎలాంటి సమస్యా లేకుండా కళాశాలలో విద్య అందుతోందని..ఇందుకు సమర్థ వంతమైన యాజమాన్యం, బోధన, బోధనేతర సిబ్బంది కృషి కారణమని కలెక్టర్ డిల్లీరావు ప్రశంసించారు. కదిలే గ్రంథాలయం మన కలెక్టర్ డిల్లీరావు గారని.. ప్రజా సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను లబ్ధిదారులకు అందించడంలో ఆయన విశేష కృషిచేస్తున్నారని కళాశాల ప్రిన్సిపల్ డా. వి.నారాయణరావు అన్నారు. జిల్లాను అన్ని రంగాల్లోనూ ముందుంచేందుకు ప్రయత్నిస్తున్న కలెక్టర్ విజ్ఞాన పిపాసి, పుస్తక పిపాసి అని పేర్కొన్నారు. కళాశాలలో ప్రత్యేకంగా లైబ్రరీ సైన్స్ డిపార్ట్‌మెంట్ ఉందని.. భిన్న పుస్తకాలతో కూడిన అధునాతన గ్రంథాలయం ఉందని వివరించారు. కార్యక్రమం అనంతరం కలెక్టర్ డిల్లీరావు.. కళాశాల గ్రంథాలయాన్ని పరిశీలించారు. చారిత్రక, ఆధ్యాత్మిక, సాహిత్యం తదితరాల ఔన్నత్యాన్ని చాటిచెప్పే గ్రంథాల విభాగాలతో పాటు యూపీఎస్సీ, ఏపీపీఎస్సీ తదితర పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఉపయోగపడే కాంపిటేటివ్ పుస్తకాల విభాగాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. ఈ గ్రంథాలయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వారోత్సవాల ప్రారంభోత్సవం సందర్భంగా విద్యార్థుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ టి.శ్రీనివాస్, కోఆర్డినేటర్ కె.రామకృష్ణ, లైబ్రరీ సైన్స్ డిపార్ట్‌మెంట్ హెడ్ వై.శ్రీనివాస రాజు, ఇంటర్మీడియెట్ విభాగం ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ టి.భాగ్యకుమార్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ కప్‌లో నేడు తొలి సెమీస్



(మొదటి పేజి తరువాయి) నున్నాయి. ఇప్పుడు ఈ సెమీస్ మ్యాచ్‌లు జరిగే వేదికలపైనా చర్చ కొనసాగుతోంది. వాంఖడే, ఈడెన్ గార్డెన్స్ పిచ్‌లు ఎవరికి అనుకూలిస్తాయన్న దానిపై చర్చ సాగుతోంది.. ప్రస్తుతం ప్రపంచకప్‌లో భారత్ ప్రదర్శనతో అభిమానులు ఊగిపోతున్నారు. గత కప్‌ను 12 ఏళ్ల క్రితం స్వదేశంలోనూ టీమ్‌ఇండియా గెలిచింది. భారత్‌కు మళ్లీ అవకాశం వచ్చింది. ప్రస్తుతం ఉన్న ఫామ్‌లో వాళ్లకిదే మంచి ఛాన్స్. ఈసారి అవకాశం కోల్పోతే మళ్లీ విజేతగా నిలిచే స్థాయికి వెళ్లడానికి మరో మూడు ప్రపంచకప్‌ల సమయం పట్టేలా ఉంది. ఎందుకంటే జట్టులో 7-8 మంది ఆటగాళ్లు కెరీర్ చరమాంకంలో ఉన్నారు. బహుశా ఇదే వారికి చివరి ప్రపంచకప్ కావొచ్చన్న అభిప్రాయం ఉంది. ఇప్పటి వరకు జరిగిన లీగ్ మ్యాచ్‌లన్నీ గెలిచి టీమిండియా మంచి ఊపులో ఉంది. న్యూజిలాండ్‌పై జాగ్రత్తగా ఆడాల్సిన సమయం ఇది.భారత్-నెదర్లాండ్స్ మధ్య జరిగిన మ్యాచ్‌తో లీగ్ దశ ముగిసింది. ఇక మిగిలింది నాకౌట్ పోరు మాత్రమే. బుధవారం నుంచి ఈ ఆసక్తికర సమరానికి తెరలేవనుంది.ఈ ప్రతిష్ఠాత్మక కప్ కోసం భారత్-న్యూజిలాండ్, ఆస్ట్రేలియా- దక్షిణాఫ్రికా జట్లు అమీతుమీ తేల్చుకోబోతున్నాయి. టోర్నీకి ముందు తుది కూర్పు, మిడిలార్డర్ వైఫల్యం తదితర సమస్యలతో కనిపించిన రోహిత్ సేన.. బరిలోకి దిగాక మాత్రం అంచనాలను మించి రాణిస్తోంది. గత నెల 8న ఆసీస్‌తో ప్రపంచకప్ ప్రస్థానం ఆరంభించిన భారత జట్టు అనంతరం వరుసగా అఫ్ఘాన్, పాక్, బంగ్లాదేశ్, కివీస్, ఇంగ్లండ్, శ్రీలంక, సౌతాఫ్రికా, నెదర్లాండ్స్‌లపై సంపూర్ణ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. ఈ ఘనవిజయాలతో అలవోకగా సెమీస్ బెర్త్‌ను దక్కించుకుంది. అటు కివీస్ మాత్రం వరుసగా నాలుగు విజయాలు, నాలుగు ఓటములతో నిష్క్రమణ ముంగిట నిలిచింది. అయితే ఆఖరి లీగ్ మ్యాచ్‌లో శ్రీలంకపై ఘనవిజయం వారికి బెర్త్ ఖాయమయ్యేలా చేసింది. మాజీ చాంపియన్ ఆస్ట్రేలియా సైతం ఆరంభంలో భారత్, దక్షిణాఫ్రికాలపై ఓడినా.. అద్భుత రీతిలో పుంజుకుని మరో ఓటమే లేకుండా సెమీస్‌లోకి దూసుకు వచ్చింది. సఫారీలు సైతం ఈసారి విశేషంగా రాణించారు. ఆ జట్టు కేవలం 2 మ్యాచ్‌ల్లో మాత్రమే ఓడింది. బుధవారం ముంబైలో భారత్-కివీస్ మధ్య తొలి సెమీస్, గురువారం ఆసీస్దక్షిణాఫ్రికా మధ్య కోల్‌కతాలో రెండో సెమీస్ జరుగుతుంది. మూడో వరల్డ్‌కప్ కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్న భారత జట్టు ముందుగా వాంఖడేలో తొలి పరీక్ష ఎదుర్కోనుంది. ఎందుకంటే 2019 మెగా టోర్నీలోనూ టీమిండియాకు సెమీస్‌లోనే గండం ఎదురైంది. అదీ కివీస్ చేతిలోనే కావడం గమనార్హం. ఈసారీ ఈ రెండు జట్ల మధ్యే సెమీస్ జరుగబోతోంది. కానీ 2011 వన్డే వరల్డ్‌కప్ ఫైనల్లో శ్రీలంకపై నెగ్గి విజేతగా నిలిచిన వాంఖడేలోనే.. కివీస్‌పైనా భారత జట్టు ప్రతీకారం తీర్చుకోవాలని ఫ్యాన్స్ బలంగా కోరుకుంటున్నారు. ఇక ఓవరాల్‌గా టీమిండియాకిది ఎనిమిదో ప్రపంచకప్ సెమీ ఫైనల్స్. గతంలో ఏడుసార్లు సెమీస్‌కు చేరినా, మూడుసార్లే ఫైనల్‌దాకా వెళ్లింది. 1983లో తొలిసారి కపిల్ దేవ్ నాయకత్వంలో ఇంగ్లండ్ జట్టును ఓడించి ఫైనల్‌కు వెళ్లింది. అక్కడ విండీస్‌ను చిత్తుచేసి విశ్వవిజేతగా నిలిచిన విషయం తెలిసిందే. 1987లో ఇంగ్లండ్, 1996 శ్రీలంక చేతిలో సెమీస్‌లోనే ఓడారు. అలాగే 2003 వరల్డ్‌కప్ సెమీస్‌లో కెన్యాపై నెగ్గి ఫైనల్‌కు వెళ్లినా ఆసీస్ చేతిలో భారత్ ఓడింది. 2011లో పాక్‌ను సెమీస్‌లో చిత్తు చేసిన ధోనీ సేన ఫైనల్లోనూ శ్రీలంకను ఓడించి రెండోసారి విజేతగా నిలిచింది. ఇక 2015లో ఆసీస్ చేతిలో 95 రన్స్ తేడాతో.. 2019లో కివీస్ చేతిలో 18 రన్స్ తేడాతో ఓటమిపాలై సెమీఫైనల్స్‌లోనే వెనుదిరిగింది. ఇకపోతే ఈ రెండు పిచ్‌లు ఎవరికి పరుగుల వరద పారిస్తుందన్నది చూడాలి. భారత్, న్యూజిలాండ్ మధ్య తొలి సెమీస్‌కు వేదికగా నిలిచే ముంబయిలోని వాంఖడే స్టేడియంలో పరుగుల వరద పారడం ఖాయమనే చెప్పాలి. ఎందుకంటే ఇప్పటివరకూ ఈ ప్రపంచకప్‌లో ఇక్కడ జరిగిన మ్యాచ్‌ల్లో భారీ స్కోర్లు నమోదయ్యాయి. ఇక్కడ రెండు మ్యాచ్‌లాడిన దక్షిణాఫ్రికా.. ఇంగ్లాండ్‌పై 399/7, బంగ్లాదేశ్‌పై 382/5 పరుగులు సాధించింది. శ్రీలంకపై టీమ్‌ఇండియా 357/8 స్కోరు సాధించింది. ఆస్ట్రేలియాపై అఫ్గానిస్థాన్ 291/5 స్కోరు చేయగా.. ఛేదనలో మ్యాక్స్‌వెల్ అద్భుత ద్విశతకంతో కంగారూ జట్టు లక్ష్యాన్ని చేరుకుంది. బ్యాటింగ్‌కు అనుకూలిం చే ఈ పిచ్‌పై మొదట బ్యాటింగ్ చేసే జట్టుకే ఎక్కువ విజయావకాశాలుంటాయి. మొదట బ్యాటింగ్‌లో భారీ స్కోరు చేయొచ్చు. ఈ ఎర్రమట్టి పిచ్ ఆట సాగుతున్నా కొద్దీ పేసర్లు, స్పిన్నర్లకూ అనుకూలించే అవకాశం ఉంది. దీంతో ఛేదనలో పరిస్థితులు బౌలింగ్‌కు అనువుగా మారే ఆస్కారముంది. దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా మధ్య రెండో సెమీస్ జరిగే కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ పిచ్ బౌలింగ్, బ్యాటింగ్‌కు సమానంగా సహకరించే అవకాశాలున్నాయి. ఈ టోర్నీలో ఇక్కడ మొదట బంగ్లాదేశ్‌పై 229 పరుగులు చేసిన నెదర్లాండ్స్.. అనంతరం ప్రత్యర్థిని 142కే ఆలౌట్ చేసింది. మరో మ్యాచ్‌లో మొదట బంగ్లా 204 చేయగా.. పాకిస్థాన్ 32.3 ఓవర్లలోనే లక్ష్యాన్ని చేరుకుంది. ఇక దక్షిణాఫ్రికాపై భారత్ 326/5 భారీ స్కోరు చేసిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత బౌలింగ్‌లో చెలరేగి సఫారీ జట్టును 83కే కుప్పకూల్చింది. పాకిస్థాన్‌పై ఆసీస్ 337/9 స్కోరు చేసి 93 పరుగుల తేడాతో గెలిచింది. ఈ స్కోర్లు చూస్తే ఇక్కడి పిచ్ మొదట బ్యాటింగ్‌కు, రెండో ఇన్నింగ్స్‌లో బౌలింగ్‌కు సహకరించే లా కనిపిస్తోంది. అయితే బలమైన బౌలింగ్ ఉంటే మొదట కూడా ప్రత్యర్థిని తక్కువ స్కోరుకే పరిమితం చేసే అవకాశం ఉంది.

# బిఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ప్రకటనలు



సమాచారం లేకుండానే ప్రకటనలపై బ్యాన్ విధించారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. ఓటమి భయం పట్టుకున్న బీఆర్ఎస్, బీజేపీ పార్టీల ఒత్తిడితోనే ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకుందని కాంగ్రెస్ ఆరోపించింది. అసలే ఎన్నికల్లో సోషల్ మీడియా వినియోగం అత్యధిక స్థాయికి చేరుతున్న సంగతి తెలిసిందే. అన్ని పార్టీలు సోషల్ మీడియాలో చురుగ్గా ఉంటున్నాయి. అయితే, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ పైన సూటిగా ప్రకటనలను తయారు చేయించింది. ఏకంగా గులాబి రంగు కారుతో ప్రచార చిత్రాలను, వీడియోలను తయారు చేయించి ఆ పార్టీని ఓడగొట్టాలనే లక్ష్యంతో కారుకు పంక్చర్లు చేసి తోసేయడం లాంటి దృశ్యాలు దాదాపు అన్ని ప్రకటనల్లోనూ కనిపిస్తోంది. బీఆర్ఎస్ పార్టీ నేతలు అభ్యంతరాలు పెట్టే స్థాయిలో ఈ యాడ్స్ ఉంటున్నాయని వారు ఫిర్యాదు చేశారు. సీఈవో వికాస్ రాజ్‌కు బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ యాడ్స్‌ను నిలిపేయాలని అన్ని మీడియా సంస్థలు, సోషల్ మీడియా ఛానెళ్లకు బహిరంగ లేఖ రాసింది. వైరల్ అవుతున్న కాంగ్రెస్ ప్రకటనలనే మరోసారి కొన్ని మార్పులతో కాంగ్రెస్ పార్టీ ఎక్స్‌లో రీ పోస్ట్ చేసింది. ఆ వీడియోలో పైన బ్యాన్డ్ అని వేసింది. ఆ ప్రకటన చిత్రీకరణ సమయంలో ఎవరి భావోద్వేగాలు గాయపడలేదని, ఎవరినీ ఇబ్బంది పెట్టలేదని పేర్కొంది. కేవలం బీఆర్ఎస్ భావోద్వేగాలు తప్ప మరెవరికీ ఇబ్బంది లేదని క్యాప్షన్ పెట్టింది.

# ప్రజాస్వామ్యంలో ఒకే ఒక్క ఆయుధం ఓటు..



(మొదటి పేజి తరువాయి) చర్చించి ఓట్లు వేసినప్పుడే ప్రజలు గెలుస్తారు. అప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం వచ్చినట్లు అని కేసీఆర్ పేర్కొన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు గడుస్తుంది. కానీ ఈ దేశంలో ప్రజాస్వామ్య ప్రక్రియలో రావాల్సినంత పరిణితి రాలేదు. ఎలక్షన్లు అనగానే సీటీలు, డప్పులు, అబద్దాలు, అభాండాలు, ఆరోపణలు, గోల్ మాల్, పిచ్చి పిచ్చి కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఎలక్షన్లు చాలాసార్లు వచ్చాయి. చాల మందిని గెలిపించారు. ఇక ఈ 30న ఓట్లు పడుతాయి. 3న లెక్కిస్తారు. అక్కడికి కథ అయిపోతది. ఎన్నికలు వచ్చినప్పుడు పార్టీకి ఒకరు నిలబడుతారు. తప్పకుండా మీరు నిలబడ్డ వ్యక్తుల మంచి చెడ్డా, వాళ్ల ఆలోచన, ఏం పనులు చేస్తారు అని ఆలోచించాలి. అభ్యర్థుల గుణగణాలు చూడాలి. వీటన్నింటి కంటే ముఖ్యమైంది ఒకటి ఉంటది. ఓట్ల కౌంటింగ్ కాగానే అయిపోదు. ఇక్కడ గెలిచే అభ్యర్థి యొక్క రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడుతుంది. ఆ ప్రభుత్వం మంచిదైతే వచ్చే ఐదేండ్లు మంచి జరుగుతది. మంచి ప్రభుత్వం ఏర్పడకపోతే.. ఆగమైపోతం అని కేసీఆర్ అన్నారు. అభ్యర్థుల గురించి మాత్రమే కాదు.. వారి వెనుకున్న పార్టీల గురించి ఆలోచించాలి. నడవడిక చూడాలి. వారికి అధికారం ఇస్తే ఏం చేశారు..? ఏం చేస్తారు..? అనేది చూడాలి. బీఆర్ఎస్ మీ కండ్ల ముందరనే పుట్టిన పార్టీ. తెలంగాణ హక్కులు, ప్రజలను కాపాడడం కోసం పుట్టింది. కాంగ్రెస్, బీజేపీ చరిత్ర మీకు తెలుసు. ఈ పదేండ్లు బీఆర్ఎస్ ఏం చేసింది. గతంలో అధికారంలో ఉండి 50 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ ఏం చేసిందనేది విచారించాలి అని కేసీఆర్ సూచించారు. పదేండ్ల నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వం ఉంది. ఈ పదేండ్లలో పాలకుర్తిలో ఎంతో మార్పు వచ్చింది. పాలకుర్తి నుంచి వేలాది మంది వలస పోయారు. ఇప్పుడు వేరే రాష్ట్రం నుంచి వచ్చి వరినాట్లు వేస్తున్నారు. ఇవన్నీ బేరీజు వేయాలి. కాంగ్రెస్ ఎందుకు ఈ పని చేయలేదు. ఉద్యమ సమయంలో చాలాసార్లు పాలకుర్తికి వచ్చాను. నాడు ఎస్సారెస్పీ కాల్వల్లో గడ్డి చెట్లు మొలిచి కూలిపోయి ఉండే. నీళ్లు వస్తాయనే ఆశ లేకుండే. దేవాదుల పూర్తి చేసి కాళేశ్వరం కట్టి నీళ్లు తీసుకువస్తే ఇవాళ లక్షా 30 వేల ఎకరాలకు నీళ్లు పారుతున్నాయి. మంచిగా బతుకుతున్నారు అని కేసీఆర్ తెలిపారు.

# ఏది రాయో.. రత్నమో చర్చ పెట్టాలి

ఇబ్రహీపట్నం/హాలియా/ పాలకుర్తి,నవంబర్14 (సమ సమాజం):

రైతులు 10హెచ్‌పీ మోటర్ పెట్టుకుంటడా? ఈ మోటర్ ఎవరు కొనివ్వాలే. తెలంగాణలో 30లక్షల పంపుసెట్లు ఉన్నయ్. 30లక్షల 10హెచ్‌పీ పంపుసెట్లు కొనాలంటే ఎంత డబ్బు కావాలి? ఈ పంపుసెట్లు కొనాలంటే వీని తాత ఇస్తడా? అయ్య ఇస్తడా? ఎక్కడి నుంచి రావాలి' అంటూ సీఎం కేసీఆర్ కాంగ్రెస్‌పై ధ్వజమెత్తారు. ఇబ్రహీపట్నం బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్న సీఎం కేసీఆర్.. కాంగ్రెస్ నేతల వ్యవహారశైలిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో సీఎం కేసీఆర్ మాట్లాడుతూ 'హేరాపేరీ లేకుండా.. ఒకరి భూమిని ఒకరు కాజేయకుండా.. ఎవరికి కోపం వచ్చినా కిందిమీద చేయకుండా ధరణి పోర్టల్‌ను తీసుకువచ్చాం. ఈ పోర్టల్‌తో రైతులు ఇవాళ నిశ్చింతగా ఉన్నరు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం కాబట్టి.. గవర్నమెంట్ తన వద్ద ఉన్న అధికారాన్ని మీకు అప్పగించింది. మీ భూమిపై యజమాన్యం మీ చేతుల్లో ఉంది. మీ బయోమెట్రిక్ పెడితే తప్ప మీ భూమిని మార్చే అధికారం రాష్ట్రంలో ముఖ్యమంత్రికి కూడా లేదు. ఇవాళ పెరిగిన భూముల ధరలకు.. ఒకవేళ ధరణి లేకపోతే వీఆర్వోలు చేసిన గోల్‌మాల్‌కు ఎన్ని హత్యలు అయితుండే.. ఎంత గందరగోళం జరుగుతుండే.. ఎంత గడబిడ జరుగుతుండే. ధరణి పుణ్యమాని ఎవరి భూమి వాళ్లకే ఉన్నది. ఎవడూ ఎరాపేరి చేసే అవకాశం లేదు' అన్నారు. 'ధరణితోనే రైతుబంధు, రైతుబీమా, వడ్ల డబ్బులు వస్తున్నయ్. కానీ, రాహుల్‌గాంధీ, పీసీసీ అధ్యక్షుడు, సీఎల్పీ లీడర్ భట్టి విక్రమార్క మాట్లాడుతున్నరు. కాంగ్రెస్ గవర్నమెంట్ వస్తే ధరణిని బంగాళాఖాతంలో వేస్తరట. వేస్తరు సంతోషమే.. తర్వాత రైతుబంధు డబ్బులు ఎలా వస్తయ్. కాంగ్రెస్ రాజ్యం వస్తే మళ్లీ పాత పద్ధతే వస్తది. ఇది ప్రమాదకరం. ప్రజలు ఆలోచించాలి. ఇబ్రహీంపట్నంలాంటి చోట గందరగోళం జరిగిపోతయ్. మళ్లీ దళారులు, పైరవీకారులు వస్తరు. ఎల్లయ్య భూమి మల్లయ్యకు రాసి.. మల్లయ్యది పుల్లయ్యకు రాసి జుట్లు ముడేసి.. కోర్టులచుట్టూ తిరుగుతూ లక్షల రూపాలు ఖర్చు పెట్టుకోవాలి. ఇదే కదా జరిగేది. మరి ధరణి ఉండాలా? పోవాల్నా? ధరణిని బంగాళాఖాతంలో వేస్తామన్న వారిని ఏం చేయాలి. ధరణి ఉండాలంటే ఇబ్రహీంపట్నంలో కిషన్‌రెడ్డి గెలవాలి. ఎవరు గెలువాలో ప్రజలు మీరే ఆలోచించాలి' అంటూ పిలుపునిచ్చారు. 'ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆయన మాట్లాడుతున్నడు. కేసీఆర్‌కు ఏం పని లేదు. ప్రజలు కట్టిన పన్నులన్నీ రైతుబంధు పెట్టి దుబారా చేస్తున్నడు అంటున్నడు. రైతుబంధు దుబారానా? రైతుబంధు ఉండుడు కాదు.. కిషన్‌రెడ్డిని గెలిపిస్తే రూ.16వేలు అవుతుంది. కిషన్‌రెడ్డి గెలిస్తే బీఆర్ఎస్ గవర్నమెంట్ వస్తది. ఇవన్నీ విషయాలపై గ్రామాల్లో చర్చ పెట్టాలి. బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు గ్రామాల్లో చర్చ పెట్టాలి. పీసీసీ అధ్యక్షుడు కరెంటుపై చెబుతున్నడు. అమెరికాలో చెప్పిండు. ఇక్కడ చెబుతున్నడు. పట్టుబట్టి చెబుతున్నడు. రైతులకు 24గంటల కరెంటు వేస్ట్ ఇస్తున్నడు కేసీఆర్ అంటున్నడు' అంటూ విమర్శించారు. 24 గంటలు అవసరం లేదు. మూడు గంటలు ఇస్తే చాలు అంటున్నడు. మూడు గంటలతో పారుతుందా? కాంగ్రెస్ గెలిస్తే మూడు గంటలు కాదు.. 10హెచ్‌పీ మోటర్ పెట్టుకోవాలట. రైతులు 10హెచ్‌పీ మోటర్ పెట్టుకుంటడా? ఈ మోటర్ ఎవరు కొనివ్వాలే. తెలంగాణలో 30లక్షల పంపుసెట్లు ఉన్నయ్. 30లక్షల 10హెచ్‌పీ పంపుసెట్లు కొనాలంటే ఎంత డబ్బు కావాలి? ఈ పంపుసెట్లు కొనాలంటే వీని తాత ఇస్తడా? అయ్య ఇస్తడా? ఎక్కడి నుంచి రావాలి. వాళ్లు ఉన్నప్పుడు కరెంటు ఇవ్వచేత కాలేదు.. ఇవ్వలేదు. నేను వ్యవసాయం చేస్తున్నా కాబట్టి రైతుల బాధేందో బతుకేందో నాకు తెలుసు'నన్నారు. 'కిషన్‌రెడ్డి పట్టుపట్టి 36 కిలోమీటర్ల నదిని క్లీన్ చేయించారు. దేవుడి దయతో వర్షాలు పడుతుండడంతో నిండుకుండలా ఇబ్రహీంపట్నం చెరువు బ్రహ్మాండంగా కనిపిస్తున్నది. హెలీకాప్టర్ దిగుతుంటే కండ్లకు ఆనందం కలిగేలా చెరువు నిండా నీళ్లు కనిపిస్తున్నయ్. నేను మీ అందరికీ హామీ ఇస్తున్నా. రంగారెడ్డి, మహబూబ్‌నగర్, వికారాబాద్ జిల్లాలు, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాలకు కృష్ణా నది నీళ్లే రావాలి. మనం కృష్ణా బేసిన్‌లోనే ఉంటం. మన వాటా కూడా అలాగే ఉంటది. దాన్ని తేవాలని చెప్పి విశ్వప్రయత్నం చేసి పాలమూరు-రంగారెడ్డి పథకం పెడితే.. 196 కేసులు కాంగ్రెస్ నాయకులు. గ్రీన్ ట్రిబ్యునల్, హైకోర్టు, సుప్రీంకోర్టు అని.. కాలికి పెడితే మెడకు పెట్టి.. మెడకు పెడితే కాలుకు పెట్టి ఆపారు. అయినా ధైర్యంతో కొన్ని పనులు చేశాం. దేవుడి దయతో మొన్నమొన్ననే అన్ని క్లియరెన్స్‌లు వచ్చాయి. మొన్ననే ట్రిబ్యునల్ అపాయింట్ అయ్యింది. నేనుపోయి పాలమూరు ఎత్తిపోతల పథకం స్విచ్ ఆన్ చేశాను. ఒకసారి అది వస్తే ఆటోమెటిక్‌గా మునుగోడు వద్ద రిజర్వాయర్ ఏదైతే నిండుతుందో.. దాన్ని నుంచి మీకు నీరు వస్తయ్. సుమారు లక్ష ఎకరాలు పారుతుంది. దాని నుంచి దాదాపు వంద చెరువులను నింపుకొని.. ఆ చెరువుల ద్వారా పారకం చేసుకుంటాం' అన్నారు. మంచిరెడ్డి కిషన్ రెడ్డి సుమారు రూ. 700 కోట్లతో రోడ్లన్నీ అభివృద్ధి చేశారు. కొన్నింటిని డబుల్ చేశారు. మంచి ఎమ్మెల్యే ఉన్న వద్ద మరింత అభివృద్ధి జరగాలని కోరుకోవడంలో తప్పు లేదు. అద్భుతమైన రీజినల్ రింగ్ రోడ్డు వస్తుంది. దీంతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ముఖచిత్రం మారిపోతది. కలెక్టరేట్ ఇక్కడే ఏర్పాటు చేసుకున్నాం. కోహెడలో పండ్ల మార్కెట్ మీ నియోజకవర్గంలో వస్తున్నది. లక్ష మందికి ఉద్యోగాలు కల్పించే ఫాక్స్ కాన్ పరిశ్రమ కూడా ఇక్కడే వస్తుంది. 600 ఎకరాల భూమి తీసిపెట్టాం.. పొల్యూషన్ లేని ఇండస్ట్రీ పెట్టాలని ఎమ్మెల్యే కోరారు. మీకు గ్యారెంటీగా వస్తాయి. ఎవడు ఆపిన ఆగవు. హైదరాబాద్ పక్కనే ఉంది కాబట్టి జాగ చూపిస్తే ఆ పరిశ్రమోడు కాలు మొక్కి ఇక్కడికి వస్తడు. అవన్నీ జరుగుతాయి. ఇవన్నీ జరగాలంటే కిషన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి. దళిత బంధు ఎక్కువ మోతాదులో ఇచ్చేందుకు కృషి చేస్తాను. ఇప్పటికే అన్ని ఆఫీసులు తెచ్చి పెట్టుకున్నాం. నియోజకవర్గానికి మంచి భవిష్యత్ ఉంది అని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపును ఎవడూ ఆపలేదని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు స్పష్టం చేశారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని హాలియాలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'కాంగ్రెస్ ఉన్న నాడు ఎవరినీ చూడలేదు. రూ.200 పెన్షన్ మొఖాన కొట్టి మీ చావు మిమ్మల్ని చావమ్మనది. మొదట రూ.1000 చేసి ఇవాళ రూ.2వేల పెన్షన్ చేసింది ఎవరు? ఓన్లీ బీఆర్ఎస్ గవర్నమెంట్. ఇవాళ మళ్లీ రూ.5వేల పెన్షన్ పెంచుతామని ప్రకటించాం. భగత్‌ను గెలిపించండి అందరి పెన్షన్లు రూ.5వేలకు పెరుగుతయ్. ఎవరు మంచి చేస్తరు.. ఎవరు చెడు చేస్తరు అనే ఆలోచన చేయాలి.

## ఆ రెండు పార్టీలకు వారి కుటుంబాల మేలే ముఖ్యం



వేట కుక్కల్లాగా ఓట్లు అడుక్కుంటున్నారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేషన్ కార్డులు కూడా ఇవ్వలేని పరిస్థితిలో బీఆర్ఎస్ సర్కార్ ఉందన్నారు. "అంటే ఆగడు.. పంటే లేవడు" అంటూ ఎద్దేవా చేశారు. 10 ఏండ్లలో చేయని అభివృద్ధి 10 రోజుల్లో చేస్తారా? అని ప్రశ్నించారు. కేసీఆర్ ఫక్తు రాజకీయాలతో తెలంగాణ ఆగమవుతోందన్నారు. కాంగ్రెస్ 70 ఏండ్లు అధికారంలో ఉండి గరీబ్ హఠావో.. ఇందిరమ్మ ఇండ్లు అని నినాదాకే పరిమితమైందన్నారు. ఎస్సీ వర్గీకరణ అంశంపై కోడి గుడ్డు మీద ఈకలు పీకినట్లు కాంగ్రెస్, బీఆర్ఎస్ పరిస్థితి మారిందని వ్యాఖ్యలు చేశారు. ఈ రెండు పార్టీల డీఎన్ఏ అవినీతి మాత్రమే అని అన్నారు. పూటకో అవినీతికి పాల్పడుతున్నాయని ఎంపీ ఆరోపించారు. సౌభాగ్యలక్ష్మి సంగతి కొత్త పథకం సరే.. గతంలోని నిరుద్యోగ భృతి ఏమైందని నిలదీశారు. బీసీ సీఎం అన్నా.. ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్తే వీరికి కడుపు మంటగా ఉందన్నారు. వాళ్ళు చేయరు.. చేసేవాళ్లను విమర్శిస్తున్నారని అన్నారు. కుంభకర్ణుడిలా పదేళ్ళు నిద్రపోయి.. పగటి వేష గాళ్లలాగా ఓట్లు అడుక్కునేందుకు వస్తున్నారన్నారు. కాపలా కుక్కలాగా ఉంటానన్న కేసీఆర్.. గుంటనక్కలా మారారని విరుచుకుపడ్డారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే వారికి వంత పాడే పార్టీ మజ్లీస్ అని.. వీరంతా తోడు దొంగలు.. గజ దొంగలన్నారు. తమది పీపుల్స్ మేనిఫెస్టో అని చెప్పుకొచ్చారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బీజేపీ మేనిఫెస్టో ఉంటుందని తెలిపారు. ఇతర పార్టీల్లాగా అమలుకు సాధ్యం కాని హామీలు తాము పొందుపరచలేదన్నారు. పార్టీ నుంచి ఇతర పార్టీలకు వెళ్ళొద్దని కోరుకుంటున్నానని.. కానీ వారి వ్యక్తిగత అవసరాల కోసం వెళ్తే తాము చేసేదేముందని అన్నారు. బీఆర్ఎస్ మోసం చేయడం వల్ల విజయశాంతి బీజేపీకి వచ్చారని.. మళ్ళీ అక్కడికే వెళ్తారని అనుకోవడం లేదని ఎంపీ లక్ష్మణ్ పేర్కొన్నారు.

## కెసిఆర్ నిరంకుశ పాలనకు చెల్లుచీటి



విమర్శించారు. ఖమ్మంలో శాశ్వత పనులు భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆశీస్సులతో చేసే భాగ్యం తనకు దక్కిందన్నారు. కాంగ్రెస్ పాలనలో ఇక ప్రజలు మీరు కోరుకున్న మిగతా పనులు పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. నిరంకుశ పాలకులను తరమి కొట్టాలని, మీ భవిష్యత్ కోసం కాంగ్రెస్ పార్టీనే గెలిపించాలని తుమ్మల నాగేశ్వరరావు పిలుపిచ్చారు. ఈ నెల 30న జరిగే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆధునిక ఖమ్మం రూపశిల్పిగా ఖమ్మం ప్రజానీకం ఆకాంక్షల కోసం పనిచేస్తానని అన్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించాలని... సోనియా గాంధీ రుణం తీర్చుకుకుందామని పిలుపిచ్చారు. ఆరు గ్యారంటీ పథకాలు అమలు తెలంగాణకు మంచి భవిష్యత్ అని, నిరంకుశ అవినీతి, అప్రజా స్వామికపాలనకు వ్యతిరేకంగా ఖమ్మంతో పాటు యావత్ తెలంగాణ ప్రజానీకం చారిత్రక తీర్పు ఇవ్వాలని తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ తొలిదశ మలిదశ ఉద్యమ కారులు తనకు సంఘీభావంగా నిలవడం మీ ఉద్యమ స్ఫూర్తికి నిదర్శనమన్నారు. భగవంతుడు ఇచ్చిన శక్తి మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించానని, గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా శస్య శ్యామలం చేయడం కోసమే నాడు టీఆర్ఎస్ లో చేరానని, మోసకారి నాటకాల స్వార్థ పూరిత కేసీఆర్ ప్రభుత్వ వైఖరి నచ్చకే కాంగ్రెస్‌లో చేరానన్నారు. ఉద్యమ కారులకు ఇంటి స్థలాల వాగ్దానం ఆరు గ్యారంటీ పథకాల్లో ఉందన్నారు. కాంగ్రెస్ గెలుపు కోసం ఉద్యమ కారులు కథం తొక్కడం సంతోషమని తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

## నీలోఫర్ కేఫ్‌లో మంత్రి కేటీఆర్ సందడి



హైదరాబాద్,నవంబర్14 (సమ సమాజం): అధికారిక కార్యక్రమాలతో పాటు ఎన్నికల ప్రచారంలో బిజీ బిజీగా ఉంటున్న భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కే. తారక రామారావు బంజారాహిల్స్ నీలోఫర్ కేఫ్‌లో సందడి చేశారు. ఒక మీడియా సంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చే సందర్భంగా నీలోఫర్ కేఫ్‌కు వచ్చిన మంత్రి కేటీఆర్ అక్కడ ఉన్న ప్రజలతో మాట్లాడారు. నీలోఫర్ కేఫ్‌లో చాయ్ తాగుతున్న పలు కుటుంబాలతో మంత్రి కేటీఆర్ ముచ్చటించారు. ఈ సందర్భంగా పలువురు మంత్రి కేటీఆర్ పైన ముఖ్యంగా హైదరాబాద్ అభివృద్ధిపై ప్రశంసలు కురిపించారు. హైదరాబాదులో ఉన్న శాంతి భద్రతలు, అభివృద్ధి అద్భుతంగా ఉన్నాయన్నారు. బెంగళూరులో పని చేస్తున్న యువకుని కుటుంబంతో మంత్రి కేటీఆర్ మాట్లాడారు. బెంగళూరు నుంచి తన కుటుంబంతో గడిపేందుకు వచ్చిన ప్రతిసారి హైదరాబాద్ నగరం వినూత్నంగా కనిపిస్తుందని ముఖ్యంగా గత పది సంవత్సరాలలో హైదరాబాద్ అద్భుతంగా మార్పు చెందిందని ఆయన తెలిపారు. దశాబ్దాల క్రితం వారణాసి నుంచి వచ్చి హైదరాబాదులో స్థిరపడ్డామని.. అయితే, గత పది సంవత్సరాల్లో హైదరాబాద్ మారిన తీరు పట్ల సంతోషం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరం కులాలు మతాలు.. ప్రాంతాలకు అతీతంగా అందరూ కలిసి జీవించే వాతావరణన్ని కలిగి ఉందన్నారు. ఆ తర్వాత పలువురు మహిళలతో మంత్రి కేటీఆర్ సంభాషించారు. తన కొడుకుకి కేటీఆర్ అంటే ప్రత్యేక అభిమానమని ఒక మహిళ తెలిపారు. మహిళలతో సంభాషిస్తున్న సందర్భంగా మంత్రి కేటీఆర్ వారి కుటుంబ నేపథ్యం, ప్రభుత్వ పనితీరు పట్ల వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత మైనారిటీ కుటుంబంతో ముచ్చటించిన కేటీఆర్%౯% వారి నుంచి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. హైదరాబాద్ నగరం అద్భుతంగా ఉన్నదని ముఖ్యంగా మత ఘర్షణలు లేకుండా అందరికీ అన్ని అవకాశాలు అందిస్తున్న తీరుపట్ల మైనార్టీ కుటుంబం ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేసింది. మంత్రి కేటీఆర్ ఒక సాధారణ వ్యక్తిలాగా చాయ్ తాగుతూ పలువురుతో సంభాషించడం చాలామందిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పలువురు కేటీఆర్ తో సెల్ఫీలు తీసుకునేందుకు ఉత్సాహం చూపించారు.

## కల్వకుంట్ల ట్రాన్స్ ఫార్మర్లు పేలుతాయ్



గుంజుకున్న వ్యక్తి ఇక్కడి ఎమ్మెల్యే, అదేమని ప్రశ్నించిన వారిని పోలీస్ బూటు కాలితో తన్నించిన వ్యక్తి అరూరి రమేష్ అని పేర్కొన్నారు. ఎన్నికలు వస్తున్నాయనే ల్యాండ్ పూలింగ్ జీవోను తాత్కాలికంగా ఆపారని రేవంత్ రెడ్డి చెప్పారు. నీళ్లు, నిధులు, నియామకాలు అని తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ చెప్పిండు. కానీ కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు పూర్తి కాకముందే మేడిగడ్డ కుంగింది, అన్నారం పగిలింది.. సిందిళ్లకు దిక్కులేదు అని బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. లక్ష కోట్లు దిగమింగి పేక మేడలు కట్టిండు. బుద్ధి ఉన్నవాడు ఎవడైనా ఇసుకపై బ్యారేజీ కడతాడా అని కేసీఆర్ ను నిలదీశారు. నిజంగా ప్రమాదంతోనే ప్రాజెక్టు కూలితే.. ప్రజలకు ఎందుకు చూపించడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. మళ్లీ ఓట్లు వేసి బీఆరెస్ ను గెలిపిస్తే ఆ జీవోనే మీ మెడ మీద కత్తిగా మారి వేలాడుతుంది. స్వేచ్ఛ, సమానత్వం, సమాన అభివృద్ధి కోసం తెలంగాణ తెచ్చుకున్నం. త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణ దొర కాళ్ల కింద నలిగిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గజ్వేల్ లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వంద గదులతో గడీని నిర్మించుకుండని రేవంత్ రెడ్డి ఆరోపించారు. జన్వాడలో 100 ఎకరాలలో కోట్లు ఖర్చు పెట్టి కేటీఆర్ ఒక గడీని కట్టుకున్నారు. కానీ ధనిక రాష్ట్రంలో ప్రతినెలా మొదటి తారీఖు జీతాలు ఇవ్వలేని దుస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని కేసీఆర్ అంటుండు.. కాంగ్రెస్ రాగానే కేసీఆర్, కేటీఆర్, హరీష్, సంతోష్, దయాకర్ రావు, కవిత రావు ల కరెంట్ ఊడగొడుతం అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ రాగానే.. కేసీఆర్ మీ మోటర్లు కాలుతాయ్, మీ ట్రాన్స్ఫార్మర్స్ పేలుతాయ్ అంటూ హెచ్చరించారు. చదువురాని దయాకర్ కేసీఆర్ చుట్టం అనే ఒక్క అర్హతతో మంత్రి అయిండని విమర్శించారు. ఈ ఎన్నికలు పోలీసులు దొంగల మధ్య జరుగుతున్న ఎన్నికలు అని, మీరు ఎవరివైపు ఉంటారో తేల్చుకోండి అని ప్రజలకు రేవంత్ రెడ్డి సూచించారు. వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. డిప్యూటీ సీఎంలుగా చేసి ఉద్యోగం ఊడగొట్టుకున్నారు! అలాగే స్టేషన్ ఘనపూర్ లో నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఒక ఆడబిడ్డ ఇక్కడ పోటీ చేస్తుంటే రాజయ్య, శ్రీహరి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. రాజయ్య, శ్రీహరి గురించి నేను కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదు. ఒకరి గురించి మరొకరు ఇప్పటికే నిజాలు బయటపెట్టారంటూ సెటైర్లు వేశారు. ఇద్దరూ ఉప ముఖ్యమంత్రిగా పని చేసి ఉద్యోగం ఊడగొట్టుకున్నోళ్లేనని.. సీఎం కేసీఆర్ కే వీళ్లపై నమ్మకం లేదు. ఇంక ప్రజలు ఎలా నమ్ముతారని అడిగారు. కేసీఆర్ ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చలేదు. బీఆరెస్ ఆరుగురు మహిళలకు టికెట్లు ఇస్తే.. కాంగ్రెస్ 12 మంది మహిళలకు టికెట్లు ఇచ్చిందన్నారు రేవంత్. సర్పంచులు బిల్లులు రాక ఆత్మహత్య చేసుకుంటుంటే.. మంత్రి దయాకర్ రావు వాళ్లను ఖాళీ సీసాలు అమ్ముకోమంటారా? అని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే నిరుద్యోగ యువతకు న్యాయం జరుగుతుంది.. నిరుద్యోగ యువతి ప్రవల్లిక ఆత్మహత్య చేసుకుంటే.. ఈ ప్రభుత్వం ఆ కుటుంబం పరువును బజారుకీడ్చిందన్నారు. వంద తప్పులు పూర్తయ్యాక శిశుపాలుడి శిరచ్ఛేదనం జరిగిందని, పాపాల భైరవుడు కేసీఆర్ వంద తప్పులు పూర్తయ్యాయని.. ఈ ఎన్నికల్లో శిరచ్ఛేదనం జరగాల్సిందే.. బీఆరెస్ ప్రభుత్వం నేల కూలాల్సిందే అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. స్టేషన్ ఘనపూర్ లో ఇందిరమ్మను 25వేల మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## గులాబీ మయమైన ఇబ్రహీంపట్నం గడ్డ



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 14 (సమసమాజం):** పట్నంలో విజయవంతమైన ప్రజాఆశీర్వాద సభఆశీర్వాద సభకు తండోప తండాలుగా జనాలు హాజరు ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో దద్దరిల్లిన సభా జరిగిన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని కారు పార్టీని గెలిపించండి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో ప్రజా ఆశీర్వాద భారీ బహిరంగ సభకు ,సభాధ్యక్షుడు ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో సభ ప్రాంగణంలో ఆశీర్వాద సభలో భాగంగా మధుప్రియ బృందంచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. బహిరంగ సభలో భాగంగా ప్రజాప్రతినిధులందరూ తమదైన శైలిలో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ రాక తో గులాబీ కార్యకర్తలో నూతన ఉత్సాహం మరింత డబల్ రేటింపు ఉత్సహం తో గెలుపే లక్ష్యంగా సాగిన ప్రజాఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం ,మహేశ్వరం తాగునీరు అందిస్తామని ముఖ్యమంత్రి అన్నారు. అలాగే నాగార్జున సాగర్ ఫోర్ లైన్ రోడ్డు కూడా పూర్తి చేయాలని ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి కోరారు. శంషాబాద్ టు బొంగులూరు వరకు మెట్రో రైలు నిర్మించాలని కోరారు. జాపాల ,రంగాపూర్లో ఐటిఐ పీజీ కాలేజ్ పాలిటెక్నిక్ కాలేజ్ నిర్మించాలని కోరారు. ఎలిమినేడు గ్రామం కు సంబంధించిన భూములలో ఫ్యాక్టరీ నిర్మించుకోవడానికి అనుకూలంగా ఉన్నందున రేపు రాబోవు రోజుల్లో పరిశ్రమలకు వస్తాయని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. మున్సిపాలిటీ గ్రామాలలో 200 కోట్లతో అభివృద్ధి చేశామని, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. 23 శాతం ఉన్న పది వేల కుటుంబాలకు దళిత బందు ఇవ్వాలని మంచిరెడ్డి కోరారు. బీసీ మైనారిటీలకు కూడా బీసీ బందు, మైనారిటీ బందు అందిస్తున్నామని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణ తీర్చిదిద్దుతామని భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వలేని పథకాలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత సంక్షేమ పథకాలు రైతు బందు, దలితులబందు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, బాలింతలకు కేసీఆర్ కిట్టు ఇలా తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గడప గడపకు సంక్షేమ పథకాలు అందని ఇల్లు లేదని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కేశవ రావు, జిల్లా మంత్రి వర్యులు సబిత ఇంద్రారెడ్డి, తీగల కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్,జిల్లా రంగారెడ్డి గ్రంధాలయ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి,మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఏర్పుల చంద్రయ్య, వైస్ ఛైర్మన్లు ఆకుల యాదగిరి, కోరే కలమ్మ జంగయ్య,మండల అద్యక్షులు చిలుకల బుగ్గరాములు, చీరాల రమేష్, కర్నాటి రమేష్ గౌడ్, అమరేందర్ రెడ్డి, కొప్పు జంగయ్య , ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజా ప్రతినిదులు, బీఆర్ఎస్ శ్రేణులు మహిళలూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అల్పపీడన ప్రభావంతో వర్షాలు

### చేపల వేటకు వెళ్లొద్దని ఆదేశాలు

అమరావతి,నవంబర్14 (సమ సమాజం): అగ్నేయ బంగాళాఖాతంలో అండమాన్ నికోబార్ పరిసర ప్రాంతాల్లో అల్పపీడన ప్రాంతం ఏర్పడింది. క్రమంగా ఇది వాయువ్యదిశగా కదులుతూ పశ్చిమ బంగాళాఖాతంలో బుధవారానికి వాయుగుండంగా మారే సూచనలు కనిపిస్తున్నాయని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. 16వ తేదీ నాటికి తీవ్రవాయుగుండంగా మారి కోస్తాంధ్ర తీరానికి దగ్గరగా వచ్చే అవకాశముందని పేర్కొంది. తదుపరి దిశమార్చుకుని 17న ఒడిశా తీరంవైపు తీవ్రవాయుగుండం కదిలే సూచనలు ఉన్నాయని పేర్కొంది. దీని ప్రభావంతో ఈనెల 15, 16 తేదీల్లో కోస్తాంధ్ర, ఒడిశా తీర ప్రాంతాల్లో మోస్తరు నుంచి విస్తారంగా వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. కోస్తాంధ్ర తీరంలో మత్స్యకారులెవరూ చేపల వేటకు వెళ్లద్దని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. అండమాన్ పరిసర ప్రాంతాలను అనుకొని ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఇది ఉత్తర వాయువ్య దిశగా పైనుంచి రేపటికి వాయుగుండంగా మారే అవకాశం ఉంది. ఇది క్రమంగా బలపడి 16వ తేదీ నాటికి వాయువ్య బంగాళాఖాతం లోకి ప్రవేశించిన తర్వాత తీవ్రవాయుగుండంగా మారుతుంది. తర్వాత దిశను మార్చుకొని ఉత్తర ఈశాన్య దిశగా పయనిస్తుంది. దీని ప్రభావం వల్ల తమిళనాడులో పలుచోట్ల మోస్తారు నుంచి భారీ వర్షాలు, ఒకటి రెండు చోట్ల అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. ప్రస్తుతం దక్షిణ కోస్తా జిల్లాల్లో పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. రేపు కోస్తా అంతట వర్షాలు పడే అవకాశం ఉంది.

## బీజేపీ, కాంగ్రెస్ రెండు పార్టీలు ఒక్కటే

**బీఆర్ఎస్‌ను ఓడించేందుకు ఆ పార్టీలు కలిశాయి**

**బీజేపీ బలంగా ఉన్న చోట బీజేపీకి కాంగ్రెస్ సపోర్ట్ చేస్తోంది**

**బీజేపీ, కాంగ్రెస్‌లు ఢిల్లీలో కొట్టుకుంటాయి**

**తెలంగాణలో ఆ పార్టీలు కలిసిపోతాయి**

**మంత్రి హరీష్ రావు కీలక వ్యాఖ్యలు**



హైదరాబాద్,నవంబర్14 (సమ సమాజం): బీజేపీ, కాంగ్రెస్ రెండు పార్టీలు ఒక్కటేనంటూ మంత్రి హరీష్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌ను ఓడించేందుకే బీజేపీ, కాంగ్రెస్ రెండూ కలిశాయని ఆరోపించారు. బీజేపీ బలంగా ఉన్న చోట ఆ పార్టీకి కాంగ్రెస్ సపోర్ట్ చేస్తోందన్నారు. అలాగే కాంగ్రెస్ బలంగా ఉన్న చోట ఆ పార్టీకి బీజేపీ సపోర్ట్ చేస్తోందని ధ్వజమెత్తారు. బీజేపీ, కాంగ్రెస్‌లు ఢిల్లీలో కొట్టుకుంటాయి.. తెలంగాణలో కలిసిపోతాయని వ్యాఖ్యానించారు. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కు డిపాజిట్లు పోయి బీజేపీ గెలిచిందని.. ఆ రెండు పార్టీల మధ్య ఉన్న బంధానికి ఇదే తార్కాణమన్నారు. తెలంగాణలో కేసీఆర్‌ను ఎదుర్కోలేకే ఆ రెండు పార్టీలూ ఒక్కటయ్యాయని వ్యాఖ్యానించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన కార్మిక సంఘాల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి హరీష్ రావు ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు బీజేపీ అన్యాయం చేసినా కాంగ్రెస్ స్పందించడం లేదని ఆరోపించారు.

## ఏసీ గదుల్లో ఉండేవాళ్లు కావాలా..!!

**మీతో ఉండే దయన్న కావాలా?**

**ప్రజలు ఆలోచన చేయాలి**

**బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



పాలకుర్తి,నవంబర్14 (సమ సమాజం): సీఎం కేసీఆర్ దయ, మీ ఆశీర్వాదంతో పాలకుర్తి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశాను. మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని పాలకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ) అన్నారు. మంగళవారం జనగామ జిల్లా పాలకుర్తిలో నిర్వ హించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వద సభ లో సీఎం కేసీఆర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నన్ను మంత్రిగా చూడకుండా దయన్న అంటూ మీ మనిషిగా చూసుకున్నారు. మీరిచ్చిన బలంతో పోటీపడి నియోజకవర్గంలో అభివృద్ధి చేశానన్నారు. కరోనా సమయంలో ఎవరైనా అక్కరకొచ్చారా? అని ప్రశ్నించారు. నేను ప్రాణాలకు తెగించి ప్రజలను కాపాడుకున్నాను. అంబులెన్సులు, నిత్యావసర సరకులు అందించాను. రెండు వేల మందిని బతికించానని పేర్కొన్నారు. మీ కండ్ల ముందు ఉంటా. ఇంటి ముందర ఉంట. ఏ రాత్రి కష్టం వచ్చినా మీకు తోడుగా ఉంటానని హామీనిచ్చారు. ఏసీ గదుల్లో ఉండేవాల్లో కావాలో మీతో ఉండే ఎండల తిరిగే దయన్న కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. ఎర్రబెల్లి ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాను. సంగెం టెక్స్‌టైల్స్ పార్కులో ఉద్యోగాలు ఇప్పించేందుకు శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే నూట యాభై గ్రామాలకు నీళ్లు ఇచ్చాం. మరో ఇరవై గ్రామాలకు నీరందిస్తాం. మరిన్ని డబుల్ ఇండ్లు కట్టిస్తామని చెప్పారు. పాలకుర్తి సోమేశ్వర స్వామి ఆలయాన్ని, వల్మిడి ఆలయాన్ని, సన్నూరు వేంకటేశ్వర స్వామి ఎంతో అభివృద్ధి చేశాం. పాలకుర్తిలో ఇంజినీరింగ్ కాలేజీ ఏర్పాటు చేయాలని సీఎం కేసీఆర్ విజ్ఞప్తి చేశారు. అలాగే సంచార జాతులకు గుర్తింపు కార్డులు ఇప్పించాలన్నారు. మరిన్ని అభివృద్ధి పనులు చేసేందుకు కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలన్నారు.

Edited, Printed, Published & owned by *GOSUKONDA PRUDHVIRAJU*, Published From, Flot n.o. 6 W.P, Sriramanuja nagar colony, Munganoor, Abdullapurmet, Rangareddy- 501511, TELANGANA, Printed at *Panidhar PUBLICATIONS.* Flot n.o. 6 W.P, Sriramanuja nagar colony, Munganoor, Abdullapurmet, Rangareddy- 501511, ***Editor: GOSUKONDA PRUDHVIRAJU***,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in